క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



మాజీ సీఎం వైఎస్ జగన్‌తో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పూర్ణ తదితరులు

అగనంపూడి: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, జేసీఎస్ విశాఖ జిల్లా కన్వీనర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. గాజువాక నియోజకవర్గంలో పార్టీ పటిష్టానికి కృషి చేయాలని జగన్ సూచించారని ఆయన తెలిపారు. పూర్ణతోపాటు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రావాడ శివ, యలమంచిలి చిన అప్పారావు ఉన్నారు.

సమాన వేతనం చెల్లించాలి



కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న అప్పారావు

అగనంపూడి: జీవీఎంసీలో ఒప్పంద కార్మికులకు సిబ్బందితో సమానంగా వేతనాలు చెల్లించాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక కమిటీ ప్రధాన కార్యదర్శి గొలగాని అప్పారావు డిమాండ్ చేశారు. అగనంపూడి జీవీఎంసీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజయవాడ వరద బాధిత ప్రాంతాల్లో విధులు నిర్వహించిన కార్మికులకు రెండుజతల యూనిఫాం కోసం రూ.1200 విడుదల చేస్తూ సర్క్యులర్ విడుదల చేశారన్నారు. జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆదాయ పన్నుకు సంబంధించి నిధులు గోల్‌మాల్‌చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు, సత్యవతి, నాగమణి, విజయ్, ఎం.లక్ష్మి, రాజు, నాగరాజు, గణేష్, చిన్నారావు తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా పర్యావరణ, ఆరోగ్య దినోత్సవం



బహుమతులు పొందిన విద్యార్థులు

గాజువాక: ప్రపంచ పర్యావరణ, ఆరోగ్య దినోత్సవాన్ని స్థానిక భాస్కర్ విద్యానికేతన్‌లో ఘనంగా నిర్వహించారు. సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలతోపాటు మొక్కలు నాటడం, చార్టు ప్రదర్శన, నీటి కాలుష్య నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. వీటిల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు, కళాశాల సిబ్బంది ఎ.రోజా, వై.అనసూయ తదితరులు పాల్గొన్నారు.

నగరానికి ఈశాన్య ట్రైనీ పోలీసులు

విశాఖ సిటీ: నార్త్ ఈస్ట్ పోలీస్ అకాడమీ (నెపా) నుంచి 5 మంది ట్రైనీ డీఎస్పీలు, 10 మంది ట్రైనీ ఎస్‌ఐలు అధ్యయన పర్యటన (భారత్ దర్శన్) నిమిత్తం విశాఖకు వచ్చారు. ఈ నెల 29వ తేదీ వరకు పోలీస్ విభాగానికి చెందిన పోలీస్ కంట్రోల్ రూమ్, 3వ పట్టణ పోలీస్‌స్టేషన్, ఫింగర్ ప్రింట్ బ్యూరోతో పాటు నగరంలో పలు అధ్యయన కేంద్రాలు, చారిత్రాత్మక, పురావస్తు ప్రదేశాలను సందర్శించనున్నారు. శుక్రవారం వీరిని బీచ్ రోడ్డులో ఉన్న పోలీస్ ఆఫీసర్ మెస్‌లో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి కలిశారు. వారితో సమావేశం నిర్వహించి పలు అనుభవాలను పంచుకున్నారు. మెళకువలను వివరించారు. దేశ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన విధులపై అవగాహన కల్పించారు.

ధరల దరువు



విక్రయానికి సిద్ధంగా ఉంచిన కూరగాయలు

నిత్యావసరాలు, కూరగాయల ధరలు సామాన్యులను హడలెత్తిస్తున్నాయి. పొయ్యి వెలిగించకుండానే భగభగమంటున్నాయి. కిలో కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్లి పావుకిలో కూడా తెచ్చుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. ఏ కూరగాయను కొందామన్నా ధర చూస్తే చుక్కలు కనిపిస్తున్నాయి. మూడు నెలల కాలంలో ధరలు దాదాపుగా రెట్టింపయ్యాయి. అడ్డూ, అదుపూ లేకుండా పెరుగుతున్న ధరలను చూసి ఆవేదన చెందడం సామాన్యుల వంతైంది.

- ఎగబాకిన కూరగాయల ధరలు
- అదే వరుసలో నిత్యావసరాలు
- విలవిల్లాడుతున్న ప్రజలు

గాజువాక: కూరగాయలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సగటున ఒక సామాన్య కుటుంబంపై నెలకు రూ.2వేల వరకూ అదనపు భారం పడినట్టు లెక్కలు చెబుతున్నాయి. ఇక బహిరంగా మార్కెట్‌లో అన్ని వస్తువుల ధరలూ మండుతున్నాయి. అయినా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తే విధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నిత్యావసరాలు ధరలు (ఓపెన్ మార్కెట్) (ధర కిలోకు)	
ఫైన్ రైస్	65-72
కందిపప్పు మొదటిరకం	180
కందిపప్పు రెండో రకం	150
సన్‌ఫ్లవర్ నూనె	130
పెసరపప్పు	130
చింతపండు మొదటి రకం	140
గోధుమపిండి	60
పంచదార	50

రైతు బజార్లలో దొరికేవి కొన్నే..

రైతు బజార్లలో కూరగాయల ధరలు బహిరంగ మార్కెట్ కంటే కొంచెం తక్కువ ఉన్నప్పటికీ వినియోగదారులకు అవసరమైన అన్ని రకాలు దొరకడం లేదని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు బహిరంగ మార్కెట్లను ఆశ్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్లలో తమకు అవసరమైన కూరగాయలు లభిస్తుండడంతో ధర ఎక్కువైనప్పటికీ కొనుగోలు చేయక తప్పడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు.

కూరగాయల ధరలు	రైతు బజార్ (కిలో ధర రూ.)	మార్కెట్ (కిలో ధర రూ.)
బంగాళదుంపలు	31	40
నల్ల వంకాయలు	54	60
తెల్ల వంకాయలు	40	60
గోరు చిక్కుడు	34	80
దేముడు చిక్కుడు	72	100
ఉల్లిపాయలు	55	60
టమాటా	45	50
బెండకాయ	24	40
పచ్చిమిర్చి	30	80
కాకరకాయ	42	60
బీరకాయ	42	60
కాలీఫ్లవర్	44	35 క్యాబేజీ
24	40	
క్యారెట్	46	40
దొండకాయ	40	50
దోసకాయ	38	50
ఆనపకాయ	22	30
అరటికాయలు	38	10 (1 కాయ)
చేమదుంపలు	40	60
మునక్కాయలు	90	20 (3 కాయలు)
బీట్‌రూట్	30	50
కీరాదోస	24	40
బీన్స్	64	80
క్యాప్సికం	50	80
ఆగాకరకాయ	80	100

కూర'గాయాలు'

కూరగాయల ధరలు వంటింటిని హడలెత్తిస్తున్నాయి. బహిరంగ మార్కెట్‌లో కిలో కూరగాయల ధరలు రూ.40 నుంచి రూ.100 వరకు ఉండగా, రైతు బజార్లలో సైతం రూ.30 నుంచి రూ.90 వరకు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో కాకర కాయలు ధర కిలో రూ.80కి విక్రయిస్తున్నారు. క్యారెట్ ధర రూ.50 వరకు ఉంది. కూరగాయాలు ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి దిగుమతి అవుతున్నాయని, అందు వల్ల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

జేబులు గుల్ల

నిత్యావసరాల ధరలు భగభగమంటున్నాయి. ఉప్పు, పప్పు, చింతపండు మొదులుకొని ఏది కొనాలన్నా రేట్లు మండిపోతున్నాయి. మూడు, నాలుగు నెలల కిందటతో పోల్చితే ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మూడు నెలల కిందట రూ.150 ఉన్న మొదటి రకం కందిపప్పు ప్రస్తుతం రూ.180కి పెరిగింది. పెసరపప్పు, పంచదార, గోధుమపిండి తదితర నిత్యావసరాల ధరలు భగ్గుమంటున్నాయి. బియ్యం ధర బాగా ఎగబాకింది. రెండు నెలల కిందట రూ.1600 ఉన్న ఫైన్ రైస్ బ్యాగు ధర ప్రస్తుతం రూ.1800కి పెరిగింది. పండుకత్తు (రంగుమారిన) బియ్యం 25 కిలోల బ్యాగు ధర రూ.1450 నుంచి రూ.1600కి పెరిగింది. ఈ పరిస్థితుల్లో సామాన్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.



బహిరంగ మార్కెట్‌లో కూరగాయలు

రోజుకో రేటు ఉంటున్నాయి



కూరగాయలు, నిత్యావసర ధరలు చాలా దారుణంగా పెరుగుతున్నాయి. రోజురోజుకూ ధరలు పెరిగిపోతున్నాయి. నిన్నటి ధర ఈరోజు ఉండడం లేదు. ఏ కూరగాయ ధర చూసినా కిలో రూ.50 నుంచి రూ.100 వరకు అమ్ముతున్నారు. దీనిపై ప్రభుత్వం ఏదో ఒకటి చేయపోతే సామాన్యులు బతకడం చాలా కష్టం.

– లీలా కుమార్, గాజువాక

కొద్దికొద్దిగా కొంటున్నాం



మార్కెట్‌లో కూరగాయల ధరలు చూస్తే చాలా ఆందోళన కలుగుతోంది. రూ.500 పట్టుకొని మార్కెట్‌కు వెళ్తే ఐదు కూరగాయలు రావడంలేదు. దీంతో అన్నీ కొద్దికొద్దిగా కొనుకోవాల్సి వస్తోంది. ఇది వరకు నెల మొత్తం కూరగాయలకు వెయ్యి రూపాయలు సరిపోయేవి. ఇప్పుడు రెండు వేల వరకు అవుతోంది. ధరలు చాలా దారుణంగా ఉన్నాయి.

– బి.వెంకట లక్ష్మి, గాజువాక

స్టీల్‌ప్లాంట్ మిల్స్ జీఎంకు సత్కారం



జీఎం శ్రీనివాస ప్రసాద్‌ను సత్కరిస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ మిల్స్ జనరల్ మేనేజర్ ఇన్‌చార్జి ఎం. శ్రీనివాస ప్రసాద్‌ను శుక్రవారం స్టీల్ వైఎస్సార్‌టీయూసీ నాయకులు సత్కరించారు. ఈ నెలాఖరున ఆయన పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా నాయకులు ఆయన్ను కలిసి శాలువా కప్పి, పూలమాలతో అభినందించారు. మేనేజ్‌మెంట్ ట్రైనీగా చేరి అంచలంచెలుగా జీఎం స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, కర్రి దాలినాయుడు, పిట్టారెడ్డి, కె. విజయ కుమార్, జి. అప్పలరాజు, బి. శశిభూషణరావు, ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారి తల్లిదండ్రుల చెంతకు



బాలికను తల్లికి అప్పగించిన పోలీసులు

అగనంపూడి: ఇంటి నుంచి తప్పిపోయిన బాలికను తిరిగి ఆమె తల్లిదండ్రులకు నగర పోలీసులు అప్పగించారు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు.. దువ్వాడ పోలీస్‌స్టేషన్ పరిధి వడ్లపూడి సమీపంలోని గణేష్‌నగర్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారి ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చింది. ఇంటిని కనుక్కోలేక ఏడ్చుకుంటూ వడ్లపూడి ఆస్పత్రి సమీపంలోని పెట్రోల్ బంక్ వద్దకు చేరుకుంది. ఏడుస్తూ కనిపించిన చిన్నారిని సత్యనారాయణ అనే వ్యక్తి ఆమె సోదరి ఓదార్చి ఆమె బంధువుల కోసం చుట్టు పక్కల వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో సత్యనారాయణ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయడంతో దువ్వాడ పోలీస్‌స్టేషన్ బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లు కె. ఉమామహేశ్వరరావు, కె.గోవిందలు బాలికను తీసుకొని చుట్టు పక్కల వీధుల్లో తిరుగుతూ ఆమె తల్లిదండ్రుల కోసం వాకబు చేయగా గణేష్‌నగర్‌లో బాలిక తల్లిదండ్రులను గుర్తించారు. చిన్నారిని తల్లికి అప్పగించడంతో కథ సుఖాంతం అయింది. నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రతబాగ్చి బాలికను చేరదీసిన సత్యనారాయణతో పాటు బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లను అభినందించారు.

అమర్‌నాథ్‌కు అభినందనల వెల్లువ



అమర్‌నాథ్‌ను సత్కరిస్తున్న డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి తదితరులు

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం వార్డు మిందిలోని అమర్‌నాథ్ నివాసంలో వివిధ ప్రాంతాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో నాయకులు 68వ వార్డు మిందిలో అమర్‌నాథ్‌ను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పల్లా పెంటారావు, మంత్రి శంకర్‌నారాయణ, బొడ్డేటి అచ్చిలి నాయుడు, జై ఈశ్వరరావు, అన్నపూర్ణ, సూర్య, మహేష్ పాల్గొన్నారు.

- వైఎస్సార్ సీపీ నగర ప్రధానకార్యదర్శి సంద్రాన నూకరాజు, 72వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు సిరసపల్లి శ్రీనివాసరావు, సునీల్ తదితరులు అమర్‌నాథ్‌ను కలిసి అభినందనలు తెలిపారు.



గుడివాడ అమర్‌నాథ్‌కు అభినందనలు తెలుపుతున్న మంత్రి శంకరనారాయణ

- అమర్‌నాథ్ నివాసంలో నాయకులు సంద్రాన నూకరాజు, సిరసపల్లి శ్రీనివాసరావు, సునీల్ పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

76వ వార్డు...

పెదగంట్యాడ: వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు జీవీఎంసీ 76వ వార్డు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మంత్రి శంకరనారాయణ శుక్రవారం సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లం గోపి, పంతం అప్పలరాజు పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి శాంతినగర్ కాలనీలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు మూడో రోజు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిపించారు.ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, పారాయణం, విశేష హోమం నిర్వహించారు. సాయంత్రం లక్ష కుంకుమార్చన అనంతరం పవిత్ర సమర్పణ, నివేదన మంగళ శాసనం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త ఈకే చారి దంపతులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం



పందిరి రాట కార్యక్రమంలో పాల్గొన్న కోమటి శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు



రాట వేస్తున్న మద్దాల అప్పారావు, శ్రీను తదితరులు

పెదగంట్యాడ: దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు 65వ వైఎస్సార్‌సీపీ నాయకుడు మద్దాల అప్పారావు అన్నారు. దయాళ్‌నగర్‌లో తనూజా ఎంటర్ ప్రైజస్ అధినేత నాగిశెట్టి ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పందిరి రాట వేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇరోతి గణేష్, శ్రీరామ్‌రెడ్డి, నరసింహ, సత్యనారాయణ, తేజ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పందిరిరాట

అగనంపూడి: దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని 87వ వార్డు కణితి శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల పందిరి రాట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హైందవ సంస్కృతి, సంప్రదాయాలు, ధర్మాని చాటిచెప్పే కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాదవ సేవా సంఘం ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో దేవర తాతారావు, ఇసరపు అప్పలరాజు, దుక్క కనకరాజు, గొలగాని సోమినాయుడు, పల్లా దేముడు, చట్టి తాతారావు, శ్రీను, అర్జున్, రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



పైడిమాంబ కాలనీలో పందిరి రాట వేస్తున్న ఉత్సవ కమిటీ నాయకులు

పైడిమాంబకాలనీలో..

పెదగంట్యాడ: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జీవీఎంసీ 73వ వార్డు పైడిమాంబ కాలనీలోని కమిటీ హాల్ వద్ద శుక్రవారం పందిరి రాట వేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొట్ట సత్తిబాబు, పల్లా అప్పలరాజు, తాతారావు, చిరంజీవి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

లారీ ఢీకొని డాక్‌యార్డు ఉద్యోగి మృతి

- విధులు ముగించుకుని వెళ్తుండగా ప్రమాదం
- మృతుడు అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం వాసి

అక్కిరెడ్డిపాలెం : విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగిని లారీ రూపంలో మృత్యువు కబళించింది. తమ కళ్లెదుటే ఉద్యోగి దుర్మరణం చెందడంతో తోటి ఉద్యోగులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. గాజువాక ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం అరడకోటకు చెందిన ఎం.దిలీప్ కుమార్ (26) నేవల్ డాక్‌యార్డ్‌లోని టీఎంఎం విభాగంలో పనిచేస్తున్నాడు. షీలానగర్‌లో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం విధులు ముగించుకుని స్కూటీపై ఇంటికి బయలు దేరాడు. డాక్ యార్డు నుంచి షీలానగర్ టోల్ గేటు వైపు వస్తుండగా దిలీప్ వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో దిలీప్ కుమార్ అదుపుతప్పి పడిపోవడంతో తలకు తీవ్ర గాయమైంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న గాజువాక ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు ప్రమాదం వివరాలు సేకరించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని గాజువాక స్టేషన్‌కు తరలించారు. దిలీప్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అతనికి ఇటీవలే వివాహం అయినట్టు ట్రాఫిక్ సీఐ తెలిపారు.



దిలీప్ కుమార్ మృతదేహం, (ఇన్‌సెట్) ఫైల్ ఫొటో

సీఐఎస్‌ఎఫ్ యూనిట్‌లో దేహదారుఢ్య పరీక్షలు



రన్నింగ్ చేస్తున్న అభ్యర్థులు




అభ్యర్థులకు సూచనలిస్తున్న అధికారులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ సీఐఎస్‌ఎఫ్ యూనిట్‌లో కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్‌కు చెందిన ఎన్ఐఏ, సీఐఎస్‌ఎఫ్, ఎస్ఎస్‌ఎఫ్, అస్సాం రైఫిల్స్‌కు చెందిన జనరల్ డ్యూటీ కానిస్టేబుళ్ల నియామకాల్లో భాగంగా అర్హులైన అభ్యర్థులకు శుక్రవారం వివిధ పరీక్షలు నిర్వహించారు. రోజుకు 100 మందికి ఫిజికల్ టెస్టులు, వైద్య పరీక్షలు ఈ యూనిట్‌లో నిర్వహిస్తున్నారు. నవంబర్ 9వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. హాజరైన అభ్యర్థులకు అవసరమైన ఏర్పాట్లు సీఐఎస్‌ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో చేస్తున్నారు. సీఐఎస్‌ఎఫ్ యూనిట్ సీనియర్, కమాండెంట్ అత్తార్ మహ్మద్ హనీఫ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.


ఎస్‌బీసీ బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతించాలి

సింధియా: సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనకు ప్రత్యామ్నాయంగా ఉన్న ఎస్‌బీసీ బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతించాలని డిమాండ్ చేస్తూ నేవల్ సివిలియన్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు విజయనగర్ గేటు వద్ద నిరసన తెలిపారు. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో పని చేస్తున్న దిలీప్‌కుమార్ శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా షీలానగర్ వద్ద ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నేవల్ సివిలియన్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని విచారం వ్యక్తం చేశారు. అనంతరం దిలీప్‌కుమార్ మృతికి వ్యతిరేకంగా విజయనగర్ గేటు వద్ద నిరసన తెలిపారు. ఎస్‌బీసీ బ్రిడ్జిపై నుంచి రక్షణరంగ ఉద్యోగుల రాకపోకలకు అనుమతించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ రెండు నెలలుగా ఎస్‌బీసీ బ్రిడ్జిపై నుంచి ఉద్యోగుల రాకపోకలకు అనుమతించాలని కోరుతున్నా యాజమాన్యం నిరాకరిస్తోందన్నారు. ఉదయం, సాయంత్రం వేళ డాక్‌యార్డ్, షీలానగర్ రోడ్డులో భారీ వాహనాలను నియంత్రించాలని కోరినా పట్టించుకునే నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విజయనగర్ గేటు వద్ద నేవల్ సివిలియన్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యుల నిరసన

కనీస పెన్షన్ కోసం ఈపీఎస్ 95 పెన్షనర్ల ధర్నా



ధర్నా చేస్తున్న పెన్షనర్లు

అగనంపూడి: తమకు కనీస పెన్షన్ రూ.7500 నిర్ణయించాలని ఈపీఎస్ 95 పెన్షనర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితకాలనీలో ధర్నా నిర్వహించారు. జాతీయ పోరాట కమిటీ ప్రతినిధి ఎ.వి.ఎస్.ఎం. అప్పారావు మాట్లాడుతూ 2013 నుంచి ఈపీఎస్ 95 పెన్షనర్లకు ఈపీఎస్ రూ.7500 చెల్లించాలని, అలాగే డీఎలు కూడా ఇవ్వాలని, పెన్షనర్ దంపతులిద్దరికీ ఆరోగ్య కార్డులు అందివ్వాలని ఆయన కోరారు. దేశ వ్యాప్తంగా 78 లక్షల మంది పెన్షనర్లు పోరాటాలు చేస్తున్నారనాన్నరు. కేంద్ర మంత్రులు శీతాకాల సమావేశాల్లో పెన్షనర్లకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఐఎస్‌టీయూసీ నాయకుడు ఉరుకూటి బాబూరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు నాలుగువేల లోపల పెన్షన్ ఏ మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. అనంతరం ఈపీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.